క్లుప్తంగా

విష జ్వరాలతో అప్రమత్తం



అమరచింత: పట్టణంలోని నాల్గో, ఐదో వార్డుల్లో ప్రజలు విష జ్వరాల బారిన పడి ఆస్పత్రుల పాలవుతున్నారని, జ్వరాలు ప్రబల కుండా ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకో వాలని హెల్త్ సూపర్‌వైజర్ సురేందర్‌గౌడ్ అన్నారు. ఉమ్మడి మండలాల వైద్యాధికారి డాక్టర్ శరత్ ఆదేశాలతో పట్టణంలోని ఆయా వార్డుల్లో గురువారం ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. నిల్వ నీటిని కాకుం డా రోజు వారీగా కుళాయిల ద్వారా పట్టుకుని వినియోగించాలని సూచించారు. పట్టణంలో ఇప్పటికే ఇద్దరు డెంగ్యూ జ్వర బాధితులు ఉన్నారని, వారు కోలుకుంటున్నారని తెలి పారు. ఆయా వార్డుల్లో మున్సిపల్ సిబ్బంది బ్లీచింగ్ పౌడర్ చల్లారు. కార్యక్రమంలో బ్రీడిం గ్ చెక్కర్ విజయ్, కృష్ణయ్య పాల్గొన్నారు.

30న తైబజార్ వేలం

వనపర్తి టౌన్: 2023–24 ఆర్థిక సంవత్సరానికి గాను తైబజార్ బహిరంగ వేలం శనివారం ఉదయం 11 గంటలకు జిల్లాకేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించను న్నట్లు కమిషనర్ విక్రమసింహారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో దక్కించు కున్న వారు అక్టోబర్ 1 నుంచి 2024, మార్చి 31 వరకు చిరు వ్యాపారుల నుంచి తైబజార్ రుసుం వసూలు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

హెలీప్యాడ్ స్థల పరిశీలన

కొత్తకోట రూరల్: రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ శుక్రవారం జిల్లా పర్యటన చేస్తున్న సం దర్భంగా సంకిరెడ్డిపల్లి శివారులో హెలిప్యాడ్ స్థలాన్ని గురువారం రాత్రి మంత్రి నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పరిశీలిం చారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ వామ న్‌గౌడ్, డీసీసీబీ డైరెక్టర్ వంశీధర్‌రెడ్డి, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, విశ్వేశ్వర్, గాడీల ప్రశాం త్, భీంరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, మహేష్ తదిత రులు ఉన్నారు.

రూ.10 వేల పింఛన్ ఇవ్వాలి

పెబ్బేరు రూరల్: దివ్యాంగుల సంక్షేమం, సాధికారత కోసం దివ్యాంగుల బంధు పథకం ప్రవేశపెట్టాలని ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర కార్యదర్శి అడివయ్య డిమాండ్ చేశారు. గురువారం వన పర్తి పట్టణంలోని యాదవ సంఘం భవనంలో జిల్లా ఎన్‌పీఆర్‌డీ, ఐకేపీ ఆధ్వర్యంలో సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజ రైన రాష్ట్ర దివ్యాంగుల సమాఖ్య వర్కింగ్ ప్రెసిడెంట్ మీసాల మోహన్ మాట్లాడుతూ దివ్యాంగులకు రూ.10వేల పింఛన్ ఇవ్వాలని కోరారు. అక్టోబర్ 9న హైదరాబాద్‌లో నిర్వ హించే దివ్యాంగుల మహాధర్నాను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో బాలస్వామి, రేణుక, ఉమాదేవి, లక్ష్మి, ప్రభాకర్‌శెట్టి, మం గమ్మ, కృష్ణవేణి, చెన్నయ్య, సుమలత, కళానం దం, రాములు, కురుమయ్య పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తలకు పనిభారం తగ్గించాలి

పెబ్బేరు రూరల్: ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ.18 వేలు ఇస్తూ, పనిభారం తగ్గిం చాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజ నేయులు కోరారు. సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం సమీపంలోని దీక్ష శిబిరంలో రిలే దీక్షలు చేపట్టారు. కార్యక్రమంలో గోపాలకృష్ణ , రమేష్, రాములు, బుచ్చమ్మ, సునీత, చిట్టెమ్మ, అలివేల, భాగ్య, అనసూయ, పుష్ప, నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు ధర్మ సమాజ్ పార్టీ



పాన్‌గల్: ధర్మసమాజ్ పార్టీ (డీఎస్‌పీ) రాష్ట్ర అధ్యక్షుడు డా.విశారధన్ మహరాజ్ ఆదేశాల మేరకు మండలంలోని మల్లాయిపల్లిలో ధర్మస మాజ్ పార్టీ కొల్లాపూర్ నియోజకవర్గ అభ్యర్థి సంధ్యారాణి ఆధ్వర్యంలో గురువారం గడప, గడప కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమం కోసం ధర్మ సమాజ్ పార్టీ పోరాడుతుందని, అంబేడ్కర్ కల్పించిన ఓటును అగ్రవర్ణ పార్టీలకు అమ్ముకోకుండా ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థికే వేయాలని కోరారు. బహుజన తెలంగాణ, సామాజిక న్యాయం జరగాలంటే ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థికి మద్దతు ప్రకటించాలన్నారు. కార్యక్ర మంలో డీఎస్‌పీ నాయకులు బలరాం, శివ, అరుణ్, అరుణ, విజయ్, ఆంజనేయులు, మహేష్, రామకృష్ణ, అశోక్, శివ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

పెద్దకొత్తపల్లి: మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో పెద్దకొత్తపల్లి జెడ్పీటీసీ మేకల గౌరమ్మ తన అనుచరులతో కలిసి బుధవారం రాత్రి కాంగ్రెస్ పార్టీలో చేరారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరగా, కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో సింగిల్‌విండో చైర్మన్ శ్రీనివా సులు, ఎంపీటీసీలు మంగమ్మ ఉన్నారు.

నెరవేరనున్న దశాబ్దాల కల

- జీచుపల్లి విజయవర్ధిని ఆయిల్‌మిల్లుకు శంకుస్థాపన
- అక్టోబర్ 3న ముహూర్తం ఖరారు
- రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద ఆయిల్‌పాం క్రషర్ మిషన్
- ప్రత్యక్షంగా, పరోక్షంగా 1,400 మందికి ఉపాధి
- రూ.150 కోట్లతో పునర్నిర్మాణ పనులు



ఇటిక్యాల మండలం బీచుపల్లిలోని విజయవర్ధిని మిల్లు ముఖ ద్వారం

అలంపూర్: దశాబ్దాల క్రితం మూతపడిన విజయ వర్ధిని ఆయిల్‌మిల్లుకు పూర్వవైభవం రానుంది. ఎట్టకేలకు టీఎస్‌ఆయిల్ ఫెడరేషన్ ఆయిల్‌పాం క్రషింగ్ మిల్లు నిర్మాణానికి శంకుస్థాపన చేయను న్నారు. ఇందుకోసం వచ్చే నెల 3న ముహూర్తం ఖరారు చేశారు. తెలంగాణ ఆయిల్‌ఫెడ్‌కార్పొరేషన్ సంస్థ ఆధ్వర్యంలో రూ.150 కోట్ల వ్యయంతో ఇటిక్యాల మండలం బీచుపల్లిలో ఉన్న టీఎస్ ఫెడరే షన్ (విజయవర్ధిని) ఆయిల్ మిల్లును పునరుద్ధించ నున్నారు. ప్రస్తుతం ఉన్న మిల్లులోనే ఆయిల్‌పాం గెలల బాయిలింగ్, కాయలు వేరు చేయడం, క్రషిం గ్, క్రూడాయిల్ పీచు వేరు చేయడం వంటి వివిధ దశలకు సంబంధించిన యూనిట్లు నిర్మించను న్నారు. ఏడాదిన్నరలో వీటిని అందుబాటులోకి తీసుకొచ్చేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. ఈ మేరకు వచ్చేనెల 3న వ్యవసాయ శాఖ మంత్రి సిం గిరెడ్డి నిరంజన్‌రెడ్డి ప్రారంభించనున్నారు.

రాష్ట్రంలో మూడు క్రషింగ్ యూనిట్స్

రాష్ట్రంలో ఆయిల్ కొరత నివారణకు ప్రభుత్వం ఆయిల్‌పాం తోటల సాగును ప్రోత్సహిస్తోంది. ఇం దులో భాగంగా ఆయిల్‌పాం ద్వారా పామాయిల్ తయారీకి అనువుగా కొత్తగా ఆయిల్ క్రషింగ్ యూనిట్స్ నిర్మిస్తుంది. రాష్ట్రంలోని ఉమ్మడి ఖమ్మం జిల్లా అశ్వారావుపేట, అప్పారావుపేటలో రెండు యూనిట్స్ ఉన్నాయి. వాటికి తోడుగా కొత్తగా సిద్ది పేట, మహబూబాబాద్‌తోపాటు జిల్లాలోని ఇటి క్యాల మండలం బీచుపల్లిలో ఉన్న విజయవర్ధిని ఆయిల్‌మిల్‌ను పునరుద్ధరిస్తోంది.

10 వేల ఎకరాల్లో సాగు..

జిల్లాతోపాటు నారాయణపేటలో ఆయిల్‌పాం సాగు అంతకంతకూ పెరిగింది. రెండు జిల్లాలకు అనువుగా బీచుపల్లిలో క్రషింగ్ ప్రారంభం కానుం ది. ఈ యూనిట్‌లో గంటకు 30 టన్నులు (ఒక రోజుకు 600 టన్నులు) పామాయిల్ గెలలను వేరు చేసి క్రషింగ్ చేయనున్నారు. రెండు జిల్లాల్లో కలిపి ప్రస్తుతం 10 వేల ఎకరాల్లో పంట సాగవుతోంది. మరో ఏడాదిన్నరలో 25 వేల ఎకరాలకు పెం చడానికి వీలుగా సాగు లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు. ఇదిలా ఉండగా.. ఈ ఆయిల్ మిల్లు రాకతో స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు పెరగనున్నాయి. నిర్మాణం పూర్తయ్యాక ప్రత్యక్షంగా 400 మంది, పరోక్షంగా మరో వెయ్యి మందికి ఉపాధి అవకా శాలు లభిస్తాయి.

ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ పరిధిలో..

రాష్ట్రంలోని 32 జిల్లాల్లో ఆయిల్‌పాం సాగు జరిగే విధంగా చర్యలు చేపడుతుంది. వీటిలో 7 జిల్లాలు ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ పరిధిలో సాగును ప్రోత్స హించి క్రషింగ్ మిల్లులను నిర్మిస్తోంది. జోగుళాంబ గద్వాల, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సిద్దిపేట, మహబూబాబాద్, ములుగు, జనగాం, నారాయ ణపేట జిల్లాలు ఉన్నాయి. ఆయిల్‌పాం క్రషింగ్ ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ సంస్థ పరిధిలో కొనసాగ నుండగా.. మిగిలినది ప్రైవేటు కంపెనీల ద్వారా నిర్వహించనున్నారు. భవిష్యత్‌లో 20 లక్షల ఎక రాల్లో సాగు లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారు.

ఏర్పాట్లు చేస్తున్నాం..

టీఎస్ ఆయిల్ ఫెడరేషన్ (విజయవర్ధిని) మిల్లుకు వచ్చే నెల 3న శంకుస్థాపన చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. రోజుకు 600 టన్నుల క్రషింగ్ చేసే సామర్థ్యంతో ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ సంస్థ నిర్మించనుంది. ఏడాదిన్న రలో నిర్మాణాలు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురానున్నాం.

– వెంకటేష్, టీఎస్‌ఫెడరేషన్, డిప్యూటీ మేనేజర్

రైతు సంక్షేమమే పీఏసీఎస్‌ల లక్ష్యం



పీఏసీఎస్ పామాపురం తీర్మానాలను చదివి వినిపిస్తున్న సీఈఓ రాఘవేందర్‌రెడ్డి

కొత్తకోట రూరల్: రైతులకు ఎరువులు, విత్తనాలు, రుణాలు ఇవ్వడంతో పాటు వారి సంక్షేమమే లక్ష్యం గా పీఏసీఎస్ పనిచేస్తుందని పామాపురం సింగిల్ విండో అధ్యక్షుడు వాసుదేవారెడ్డి అన్నారు. మండ లంలోని నాచారమ్మపేట సమీపంలో గల అబ్దుల్లా సాబ్ దర్గా వద్ద గురువారం సీఈఓ రాఘవేందర్ రెడ్డి అధ్యక్షతన మహాజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ అధ్యక్షుడు వాసుదేవారెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది రైతులకు ఇబ్బందులు లేకుండా పంటలకు కావాల్సిన ఎరువులు, విత్తనా లను అందుబాటులో ఉంచి పూర్తి స్థాయిలో సర ఫరా చేశామని వివరించారు. అనంతరం పలు తీర్మాణాలను ప్రవేశపెట్టారు. రైతులకు సభ్యత్వం, గుర్తింపు కార్డులు ఇవ్వడంతో పాటు అప్పరాలలో శిథిలావస్థలో ఉన్న గోదాంను పునర్నిర్మాణ పనులు చేపట్టాలని తీర్మానం చేశారు. అదేవిధంగా రుణమాఫీ అయిన రైతులకు కొత్తగా రుణాలు, పామాపురం గ్రామంలో సంఘ కార్యాలయం ఆవరణలో గల పాత పశువైద్య భవనాన్ని తొలగిం చి ఎరువులు నిల్వ చేయడం కోసం కొత్త గోదాంను నిర్మించేందుకు, పీఏసీఎస్ ఉద్యోగులకు జీఓ నం బర్ 44 ప్రకారంగా బైలాస్‌ను సవరించేందుకు ఏక గ్రీవ తీర్మానం చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ నీల వర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, దేశి వెంకటయ్య, చంద్రా యుడు, ఇందిరమ్మ, చంద్రమ్మ, నాచారంపేట సర్పంచ్ చంద్రకళ తదితరులు ఉన్నారు.

నేడు సింగిల్ విండో మహాజన సభ

పాన్‌గల్: మండల కేంద్రంలోని సింగిల్ విండో అర్ధ వార్షిక సర్వసభ్య మహాజన సమావేశం సింగిల్ విం డో చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహిస్తున్నట్లు విండో కార్యాలయం సీఈఓ భాస్కర్‌గౌడ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి విండో డైరెక్టర్లు, రైతులు సకాలంలో హాజరై సమావేశాన్ని విజయ వంతం చేయాలన్నారు.

ఉపాధి పనుల నిర్వహణపై గ్రామసభలు



మాట్లాడుతున్న ఎంపీడీఓ నాగేశ్వర్‌రెడ్డి

పాన్‌గల్: మండలంలోని తెల్లరాళ్లపల్లితండా, దొం డాయిపల్లి, దావాజిపల్లి, రేమద్దుల, గోప్లాపూర్ గ్రామాల్లో నిర్వహించిన ఉపాధి పనులపై గురు వారం సామాజిక తనిఖీ సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం పీడీఓ నాగేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ 13వ విడత సామాజిక తనిఖీలో భాగంగా 2022 జనవరి నుం చి 2023 మార్చి వరకు ఆయా గ్రామాల్లో ఉపాధి పనులపై ఖర్చు నిధులపై ఆడిట్ నిర్వహించి దానికి అనుగుణంగా గ్రామ సభ నిర్వహించామన్నారు. గ్రామాల వారిగా ఆడిట్, గ్రామ సభల అనంతరం మండల స్థాయిలో ప్రజావేదిక నిర్వహిస్తారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ రఘు రాములు, ఆడిట్, ఉపాధి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సర్పంచ్‌గా బాధ్యతల స్వీకరణ



సర్పంచ్ వెంకటస్వామిని సన్మానిస్తున్న మంజుల

కొత్తకోట రూరల్: నిధుల దుర్వినియోగం చేశారనే ఆరోపణలతో పెద్దమందడి సర్పంచ్ వెంకట స్వామిని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్‌పవార్ సస్పెండ్ చేశారు. తాను ఎక్కడా అవినీతికి పాల్పడలేదని, అధికారులు, అధికార పార్టీ నాయకులు తనపై కక్షతో ఇలాంటి చర్యలకు పాల్పడ్డారని వెంకట స్వామి హైకోర్టును ఆశ్రయించారు. పూర్వపరాలు పరిశీలించిన హైకోర్టు సర్పంచ్ వెంకటస్వామి సస్పెన్షన్ ఎత్తివేస్తూ స్టే ఆర్డర్ జారీ చేసింది. దీం తో వెంకటస్వామి తిరిగి గురువారం సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నిజాయితీగా పనిచేసిన తనను ఎవరూ కూడా ఏం చేయలేరని, నిధులు మంజూరు కాకపోయినా అప్పులు చేసి గ్రామ అభివృద్ధికి పాటుపడ్డానని పేర్కొన్నారు. అంతకు ముందు కాంగ్రెస్ పార్టీ జాతీయ ఎన్నికల పరిశీలకురాలు మంజుల మాట్లాడుతూ అధికారులను భయభ్రాం తులకు గురిచేసి సర్పంచ్ వెంకటస్వామిపై ఆరోప ణలు చేస్తే తగదని, కోర్టు న్యాయం వైపు ఉందని, ఎవరెన్ని కుట్రలు చేసిన నిజాయితీనే గెలుస్తుం దన్నారు. అనంతరం సర్పంచ్ వెంకటస్వామిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, వైస్‌ఎంపీపీ రఘుప్రసాద్, సర్పంచ్‌లు శ్రీనివాస్‌రెడ్డి, రాధకృష్ణ, కిసాన్‌మోర్చ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఆంజ నేయులు, పర్వతాలు, గట్టుమన్నెం, వెంకటేష్, సత్యశీలారెడ్డి, పెంటయ్య తదితరులు ఉన్నారు.

అభివృద్ధిలో దేశానికే ఆదర్శం

- ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు
- మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



మూలమళ్లలో రోడ్డు పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

ఆత్మకూర్: రాష్ట్ర అభివృద్ధి కేసీఆర్ సారథ్యంలో కొత్త పుంతలు తొక్కిందని, అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గురు వారం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో మండలంలోని మూలమ ల్లలో రూ.70 లక్షలతో సీసీరోడ్లు, రూ.20లక్షలతో పంచాయతీ భవనం, రూ.15లక్షలతో అంగన్‌వాడీ భవనం, రూ.5లక్షలతో వాల్మీకి దేవాలయానికి కం పౌండ్‌వాల్, రూ.5లక్షలతో యాదవ కమ్యూనిటీ భవన నిర్మాణాలకు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం ఆత్మకూర్‌లోని బీసీకా లనీలో, అంబేడ్కర్‌నగర్‌లో వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో రూ.40లక్షలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ.50లక్షలతో అదనపు తరగతి గదులు, మండలంలోని మోట్లంపల్లికి రూ.42లక్షలతో బీటీరోడ్డు నిర్మాణానికి పూజలు చేసి పనులు ప్రారంభించారు.

రైతులకు పెద్దపీట

రైతులకు రూ.లక్ష రుణమాఫీ, రైతుబంధు పథకం, 24గంటల ఉచిత విద్యుత్, పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తూ అన్నదాతకు అండగా నిలిచారని కొనియాడారు. పెన్షన్లు, కల్యాణలక్ష్మి, షాదీముబా రక్, దళితబంధు, బీసీలకు, మైనార్టీలకు రూ.లక్ష ఆర్థికసాయం లాంటి పథకాలు ప్రతి పేదవాడి ఇం టికీ చేరాయని స్పష్టం చేశారు. ప్రజలు బీఆర్‌ఎస్ వెంటే ఉన్నారని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మత కల్లోలాలు సృష్టించే బీజేపీని, అబద్ధాల కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని వెల్ల డించారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కేసీఆర్ మూడోసారి ప్రమాణస్వీకారం చేస్తారని జోస్యం చెప్పారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ గాయత్రి, వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీపీ బంగారు శ్రీను, మాజీఎంపీపీ శ్రీధర్‌గౌడ్, విండో అధ్యక్షుడు కృష్ణమూర్తి, లక్ష్మీకాంత్‌రెడ్డి, మార్కెట్‌కమిటీ వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ కోటేష్, కౌన్సి లర్లు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి కృషి



కృష్ణానదిలో చేపపిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

చిన్నంబావి: మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధ న్‌రెడ్డి అన్నారు. మండలంలోని చెల్లపాడులో కృ ష్ణానది బ్యాక్ వాటర్‌లో 5.35లక్షల చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వృత్తులను ఆదుకునేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. అందులో భాగంగానే మత్స్యకారుల జీవనోపాధి కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉచితంగా చేప పిల్లలను అందిస్తున్నట్లు తెలిపారు. పెరిగిన చేప పిల్లలను అమ్ముకునేందుకు ఆటోలు, బైక్‌లు, ఇతర పరికరాలు రాష్ట్ర ప్రభుత్వం రాయితీపైన అందిస్తుందన్నారు. కులవృత్తులను ఆదుకునేందుకు బీసీ బంధు వంటి పథకాలను సైతం అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కు తుందని కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో సీఎం కేసీ ఆర్ సారథ్యంలో విజయం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రం గినేని అభిలాష్‌రావు, ఎంపీపీ సోమేశ్వరమ్మ, జెడ్పీటీసీ వెంకట్రమణమ్మ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఈదన్నయాదవ్, సర్పచ్‌లు మద్దిలెట్టి, రామస్వామి, చక్రవర్తి, చిన్నమారు మధు, నరసిం హ, నాయకులు చిన్నారెడ్డి, వెంకట్‌రెడ్డి, లక్ష్మీపల్లి శ్రీధర్‌రెడ్డి, శివారెడ్డి, మణి, కిరణ్‌గౌడ్, మహిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల నిరసన

కొత్తకోట రూరల్: అంగన్‌వాడీ వర్కర్స్ సమస్య లను పరిష్కరించాలంటూ చేపట్టిన సమ్మె గురు వారం 18వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు బ్లాక్ డ్రస్సులు ధరించి నిరసన తెలి పారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్య క్షుడు నిక్సన్ వెంకటేశ్వరమ్మ, వనజకుమారి, నిర్మల, సావిత్రి, విక్టోరియా, రేవతి, ప్రసన్న, సువర్ణ, పార్వతి, సత్యమ్మ, అనసూయ, భాగ్య తదితరులు ఉన్నారు.

పాన్‌గల్: డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీ కార్యకర్తలు చేస్తున్న పోరాటానికి ప్రతి ఒక్కరూ మద్దతు ప్రకటించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రాము పిలుపునిచ్చారు. మండల కేంద్రం లో అంగన్‌వాడీలు వంటావార్పు నిర్వహించి నిర సన తెలిపారు. కార్యక్రమంలో శారద, అలివేల, సరళదేవి, మాధవి, అనురాధ పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: అంగన్‌వాడీ ఉద్యోగులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలని ప్రాజెక్టు అధ్యక్షు రాలు జ్యోతి, కార్యదర్శి సుమతి డిమాండ్ చేశారు. గురువారం వారు జిల్లా కేంద్రంలో సమ్మెను కొనసా గించారు. కార్యక్రమంలో సీఐటీయు జిల్లా కార్య దర్శి పుట్ట ఆంజనేయులు, మండ్ల రాజు, రాము, మద్దిలేటి, రాములు, శారద, నారాయణమ్మ, కవిత, జ్యోతి, రాధ, రమాదేవి పాల్గొన్నారు.



భగత్‌సింగ్ పోరాటం స్ఫూర్తిదాయకం



కేతేపల్లిలో భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



అమరచింతలో..

అమరచింత: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై యువతకు మత్తు పదార్థాలు అందకుండా వాటిని నియంత్రిం చాల్సిన బాధ్యత ఉందని పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు కాశీనాథ్ అన్నారు. భగత్‌సింగ్ జయంతిని పురస్క రించుకొని పట్టణంలోని మార్క్స్ భవనంలో గురు వారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పీడీ ఎస్‌యూ జిల్లా కార్యదర్శి వెంకటేష్, పీవైఎల్ జిల్లా కన్వీనర్ అంజనేయులు, ఐఎఫ్‌టీయూ జిల్లా కోశా ధికారి రాజు, సాంబశివుడు, రమేష్, శ్రీకాంత్, సత్య, మురళీ, విజయ్, మునెప్ప తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్: మూలమల్లలోని భగత్‌సింగ్ విగ్రహానికి మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పూలమా లలు వేసి నివాళులర్పించారు. కార్యాక్రమంలో ఎం పీపీ బంగారు శ్రీనివాసులు, చైర్‌పర్సన్ గాయత్రి, వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, విండోఅధ్యక్షుడు కృ ష్ణమూర్తి, లక్ష్మీకాంత్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ కోటేష్, వేణు గోపాల్‌రెడ్డి, రవికుమార్, సర్పంచ్ ప్రశాంతి, ఎం పీటీసీ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

పాన్‌గల్: దేశ విముక్తి కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్ ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసు కొని ముందుకు సాగాలని సీపీఐ మండల కార్య దర్శి డంగు కుర్మయ్య అన్నారు. గురువారం మండ లంలోని కేతేపల్లిలో సీపీఐ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో అంజి, పెద్ద హన్మంతు, చిన్నరాముడు, చిన్నకు ర్మయ్య, రామాంజనేయులు, వెంకటయ్య, నరసిం హ, ఎల్లమ్మ, శంకరయ్య, సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల: మండలంలోని బొల్లారంలో సీపీఐ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యుడు శివ, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వంక గోపాల్, కృష్ణయ్య, హనుమంతు, శివయ్య, సుజాత, శంకరమ్మ, సుగుణమ్మ పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: వనపర్తిలోని సీపీఐ జిల్లా కార్యాల యంలో సీపీఐ, ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో గురు వారం భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిం చారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యు రాలు కళావతమ్మ, రమేష్, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ఉపా ధ్యక్షులు వంశీ, నవీన్, విజయ్, వెంకటమ్మ తదిత రులు పాల్గొన్నారు.

స్వామినాథన్‌కు ఘన నివాళి

వనపర్తి టౌన్: వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ దేశానికి, ముఖ్యంగా రైతాంగంలో చేసిన సేవలు మరువలేనివని తెలంగాణ రైతాంగ సమితి నాయకులు అన్నారు. గురువారం వ్యవ సాయ శాస్త్రవేత్త డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ మృ తికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. దేశంలో వ్యవ సాయ రంగం తీవ్ర సంక్షోభంలో ఉన్న సమయం లో గోధుమ, వరి వంగడాలు అధిక ఉత్పత్తిని సాధించేలా అభివృద్ధి చేసి ఆహార కొరత లేకుండా చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. దేశమంతా పర్యటించి రైతుల ఆత్మహత్యలు ఆగేలా, రైతుల గౌరవాన్ని పెంచేలా చేశారని, అలాంటి వ్యక్తి మరణం తీరని లోటని వాపోయారు.

ఉద్యోగులుగా గుర్తించండి

పెబ్బేరు రూరల్: గ్రామ పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు కోరారు. పం చాయతీ కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో వన పర్తి జిల్లా కేంద్రంలోని మర్రికుంట ధర్నాచౌక్‌లో నిర్వహిస్తున్న సమ్మె గురువారం కొనసాగింది. కార్మికులకు న్యాయం జరిగే వరకు సమ్మె కొనసాగిస్తామని సీఐటీయూ నాయకులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు రాములు, సుబ్బయ్య, పుష్ప, సుగ్రీవుడు, హనీఫ్, చంద్రశేఖర్, శ్రీను, శివకుమార్, రాజ్‌కుమార్, నరేష్, తిరుపతయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రవక్త జీవితం శాంతి సందేశం



మదనాపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు



ఆత్మకూర్‌లో..



అమరచింతలో..

ఆత్మకూర్: ముస్లింల ఆరాధ్య దైవం మొహ్మద్ రసూలల్లహ్ సల్లలాహు వలైవసల్లం (ప్రవక్త) జయంతి వేడుకలను గురువారం మండలంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం రాత్రి నుంచి గురువారం తెల్లవారుజాము వరకు మస్‌జిద్‌లలో జాగారం చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రవక్త పుట్టిన అనంతరం మానవాళి కోసం చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం అన్న దాన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ముస్లింలకు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి సభ్యురాలు చిట్టెం సుచరిత, ఎంపీపీ బంగారు శ్రీను, జెడ్పీటీసీ డాక్టర్ శివరం జని, చైర్‌పర్సన్ గాయత్రి, వైస్‌చైర్మన్ విజయభాస్క ర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీధర్‌గౌడ్, కౌన్సిలర్లు శుభా కాంక్షలు తెలిపారు.

అమరచింత: మహమ్మద్ ప్రవక్త జయంతి సంద ర్భంగా మిలాద్–ఉన్–నబీ వేడుకలను పట్టణంలో గురువారం ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వ హించుకున్నారు. మిలాద్‌నబీ వేడుకల సందర్భం గా మూడు రోజుల పాటు నబీరసూల్‌అల్లా ఉర్సు నిర్వహించారు. వందల ఏళ్ల కిందట మక్కా మదీనా పట్టణాలకు వెళ్లిన భక్తులు మహ్మద్ ప్రవక్తకు చెందిన కేశాలను అక్కడి నుంచి భక్తితో తీసుకొచ్చి స్థానిక మసీదులో భద్రపరిచారు. ప్రవక్త మీసాలను భక్తుల దర్శనార్థం ఉంచారు.

మదనాపురం: మండల కేంద్రంలో ముస్లింలు మహ్మద్ ప్రవక్త జయంతిని పురస్కరించుకొని గురు వారం మిలాద్ ఉన్ నబీ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అన్ని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు.

భూమిపూజ

కొల్లాపూర్ రూరల్: మండల పరిధిలోని ఎన్మన్‌బెట్ల గ్రామ సమీపంలోని వీరమనాయిని చెరువుకు సిం గోటం రిజర్వాయర్ నుంచి సాగునీరు రావడానికి ఏర్పాటు చేస్తున్న ఫీడర్ ఛానల్ కాల్వ నిర్మాణానికి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి గురువారం చెరువు వద్ద భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న గ్రామ ప్రజల చిరకాల వాంఛ త్వరలో నెరవేరుతుందన్నారు. ఛానల్ నిర్మాణానికి రూ.1.04 కోట్ల నిధులు మంజూరు చేశామన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు

పెబ్బేరు రూరల్: మండల కేంద్రానికి చెందిన వివిధ పార్టీలకు చెంది న నాయకులు గురు వారం వనపర్తిలోని మంత్రి క్యాంపు ఆఫీసు లో వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి స మక్షంలో బీఆర్‌ఎస్ పా ర్టీలో చేరారు. కార్య క్రమంలో ఎద్దుల కరు ణశ్రీ, కౌన్సిలర్ పార్వ తి, గోపిబాబు, సర్పం చ్ సత్యనారాయణయా దవ్, కట్టా శ్రీనివాస్ రె డ్డి, రాజశేఖర్‌గౌడ్, జ్యో తి, లక్ష్మి పాల్గొన్నారు.